


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 125, పేజీలు - 08




బుధవారం, సెప్టెంబర్ 4, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## తెలంగాణలో వరదలకు ఐదు వేల కోట్లకుపైగా నష్టం

**- ప్రాథమిక అంచనాలు సిద్ధం చేసిన ప్రభుత్వం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)భారీ వర్షాలతో తెలంగాణ ప్రజలు అల్లాడిపోయారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో అతి భారీ వర్షాలు నమోదయ్యాయి. ఈ భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. చాలా చోట్ల పంటలు దెబ్బతిన్నాయి. పలు చోట్ల పంట పొలాలపై ఇసుక మేటలు వేసింది. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు గండి పడి పంటలు మునిగిపోయాయి. అలాగే చాలా చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. పలు చోట్ల వంతెనలు కూడా దెబ్బతిన్నాయి. దీంతో అధికారులు వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నారు. తెలంగాణలో భారీ వర్షాలతో రూ.5438 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర

6లో..

## తెలంగాణ వ్యాప్తంగా

# 'హైడ్రా' లాంటి వ్యవస్థ



**- ఇక ఎవ్వరైనా వదలం**

***- మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదయిందని వెల్లడి***

***- చెరువులు, కుంటల ఆక్రమణలపై కలెక్టరకు ఆదేశాలు***

***- మహబూబాబాద్ కలెక్టరేట్ వేదికగా రేవంత్ ఆదేశాలు***

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మహబూబాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి వరదలపై చేసిన సమీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రా తరహాలో ప్రతి జిల్లాలోనూ ఒక వ్యవస్థను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలని నిర్దేశించారు. చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం అని చెరువుల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఆక్రమణలకు పాల్పడినది ఎంతటి వారైనా వదిలి పెట్టబోమని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

**- అమెరికాలో మాజీ మంత్రి జల్సా**

చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి. మాజీ మంత్రి ఆక్రమణ వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయనే ఫిర్యాదులు వచ్చాయి. అమెరికాలో జల్సాలో మునిగి తేలుతున్న ఆయన ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నడు. వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా హరీష్ రావు ఖమ్మం పర్యటనకు పోయిండు. ఖమ్మం మాజీ మంత్రి ఆక్రమణలపైన తొలగింపునకు హరీష్ రావు సహకరిస్తారా?

**- 30 వేల ఎకరాల్లో పంట నష్టం**

28 సెంటిమీటర్ల వర్షం కురిసినప్పటికీ అధికారులు అప్రమత్తంగా

6లో..

## రాజకీయాల్లో కమ్యూనికేషన్

# చాలా ముఖ్యం

**- లేదంటే మనకు తీవ్ర నష్టమన్న మోదీ**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వ పరిపాలన ప్రజలకు పారదర్శకంగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. ప్రజల విశ్వాసం పొందడం కోసం కేంద్ర ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో ప్రాముఖ్యాన్ని వివరించారు. తన పాలనలో కమ్యూనికేషన్ కు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ నిర్ణయాలు, విధానాలు, సాధించిన విజయాల గురించి ప్రజలకు తెలియజేయడంలో చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు. ప్రతిపక్షం ప్రచారం చేస్తున్న ఫేక్ సమాచారాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ మేరకు ప్రధాని తన మంత్రివర్గ సహచరులు సహా ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. రాజకీయాల్లో కథనం అనేది చాలా కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ అన్నారు.

6లో..

## హరీష్ రావు ఖమ్మం పర్యటనలో

# రాళ్ల దాడి

**- భగ్గుమన్న కేటీఆర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఖమ్మంలో బీఆర్ఎస్ నేతలపై దాడి జరిగిన ఘటనలో మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మంలో కాంగ్రెస్ గుండాలు తమ నేతలపై దాడి చేశారని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలపై దాడిని ఆయన ఖండించారు. మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై దాడి చేయటం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనం అని

6లో..

## బెజవాడ వరదలో బురద రాజకీయం

**- రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డంకిగా నేతల పరామర్శలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వరదలు ముంచెత్తిన విజయవాడ నగరంలో భారీ ఎత్తున కొనసాగుతున్న సహాయక చర్యలకు రాజకీయ నేతలు తలనొప్పిగా మారారు. బాధితుల్ని పరామర్శించే పేరుతో వీరు చేస్తున్న పర్యటనలు వారికి అవసరమైన సాయం అందించకపోగా.. అప్పటికే అందుతున్న సాయానికి సైతం అడ్డంకిగా మారుతోంది. దీంతో బాధితులకు అందాల్సిన సాయం నానాటికీ ఆలస్యమవుతోంది. దీంతో బాధితులు రాజకీయ నేతల్ని తమ ప్రాంతాలకు రావొద్దని చెప్పేస్తున్నారు. విజయవాడ నగరంలోని సింగ్ నగర్, కండ్రిక, నున్న,

6లో..

## అధికారులు నిర్లక్ష్యంగా

# వ్యవహరిస్తే కఠిన చర్యలు

**-ఎవర్నీ వదలను, మంత్రులైనా వేటు తప్పదు**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఈసారి ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చాలా కూల్ గా కనిపిస్తున్న సీఎం చంద్రబాబు మంగళవారం మాత్రం ఆగ్రహంతో ఊగిపోయారు. ముఖ్యంగా తాను మూడు రోజులుగా విజయవాడ వరద ప్రాంతాల్లో బస చేసి మరీ పర్యటనలు చేస్తుంటే అధికారులు, మంత్రులు మాత్రం సాకులు చెప్పి తప్పించుకోవడంపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ నిర్వహించిన సమీక్షలో అధికారులు, మంత్రుల్ని ఆయన కడిగిపారేశారు. వరదల నేపథ్యంలో అధికారుల పనితీరుపై ఇప్పటికే అసంతృప్తిగా ఉన్న చంద్రబాబు మంగళవారం వారిపై మరింత సీరియస్ అయ్యారు. వ్యవస్థకు పక్షవాతం వచ్చిందని, అన్నీ సరిచేస్తానంటూ అధికారుల్ని హెచ్చరించారు. విపత్తు నిర్వహణలో విఫలమైతే మంత్రులపైనా వేటు తప్పదంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చేశారు. వరద సహాయక చర్యల్లో మంత్రులు

6లో..

## వరదల వల్లే

# రుణమాఫీ ఆలస్యం

**-తుమ్మల నాగేశ్వర రావు కీలక ప్రకటన**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రుణ మాఫీ కాక అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు రుణ మాఫీ ఎప్పుడు చేస్తారో క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రుణ మాఫీ కోసం రూ.31 కోట్లు ఖర్చు అవుతాయని చెప్పిన ప్రభుత్వం రూ.18 వేల కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హత ఉన్నా తమకు రుణ మాఫీ

6లో..

## రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్

**- రూ.14వేల కోట్లతో 7 కొత్త పథకాలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** వ్యవసాయ ఆధారిత పరికరాల స్టార్టప్‌లకు ఆర్థిక చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం మంగళవారం రూ.750 కోట్లతో 'అగ్రిష్యూర్' నిధిని మొదలుపెట్టింది. ఇంటిగ్రేటెడ్ అగ్రి ఇన్వెస్ట్‌మెంట్ పోర్టల్, కృషి నివేష్, 'అగ్రిష్యూర్' ఫండ్‌ను కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ నిధిని ప్రకటించారు. రూ.750 కోట్ల 'అగ్రిష్యూర్' ఈక్విటీ, డెట్

6లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**- 9 మంది మావోయిస్టులు మృతి**



**రాయ్ పూర్ (ప్రశ్న న్యూస్)** తుపాకుల మోతతో ఛత్తీస్?గఢ్ రాష్ట్రం మరోసారి దద్దరిల్లింది. మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ-బీజాపూర్ జిల్లా సరిహద్దులోని లోహగావ్ పెడియా అడవుల్లో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో పది మంది నక్సలైట్లు హతమైనట్లు వార్తలు వస్తున్నాయి. మరికొందరు పోలీసులకు కూడా గాయాలైనట్లు తెలుస్తోంది. బీజాపూర్ దంతెవాడ జిల్లాల సరిహద్దులోని లావా పురంగెల్ అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల నుంచి అందిన సమాచారం ప్రకారం నక్సలైట్లకు చెందిన పీఎల్ జీఏ కంపెనీ నంబర్ 2తో సైనికులకు మధ్య ఎన్ కౌంటర్ జరిగింది. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు పది మంది నక్సలైట్లను సైనికులు హతమార్చారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం నుంచి నక్సలైట్ల మృతదేహాలతో పాటు ఎస్ఎల్ఆర్, 303, 12 బోర్ ఆయుధాలు కూడా

6లో..

## ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామాలు

# మున్సిపాలిటీల్లో విలీనం

**- సర్కార్ గెజిట్ నోటిఫికేషన్ జారీ, తక్షణమే అమల్లోకి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సంచలన నిర్ణయాలతో దూసుకుపోతున్న రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామాలను సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. తక్షణమే ఈ గెజిట్ నోటిఫికేషన్ అమల్లోకి రానున్నట్టు అధికారులు తెలిపారు. 51 పంచాయతీల రికార్డులు మున్సిపల్ అధికారుల చేతుల్లోకి రానున్నాయి. డినోటిఫై చేస్తూ పంచాయతీరాజ్ శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. మేడ్చల్ మున్సిపాలిటీలోకి పూడూర్, రాయలపూర్ గ్రామాలు రానున్నాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలోకి కీసర, యదగిర్ పల్లి, అంకిరెడ్డిపల్లి, చిర్యాల, నర్సంపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు విలీనం కానున్నాయి. పోచారం మున్సిపాలిటీలోకి బోగారం, గోధుమకుంట, కరీంగూడా, రాంపల్లి దయరా, వెంకటాపూర్, ప్రతాప సింగారం, కొర్రెముల, కాచవానిసింగారం, చౌదరిగూడ గ్రామాలు విలీనం కానున్నాయి. ఘట్కేసర్ మున్సిపాలిటీలోకి అంకుశపూర్, ఔషాపూర్, మందారం, ఎదులాబాద్, ఘనపూర్, మఱిప్యాల్ గూడ గ్రామాలు విలీనమవ్వనున్నాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోకి

6లో..

## హైదరాబాద్‌ను దేశానికి క్రీడారాజధానిగా

# మార్చాలనేదే మా ప్రయత్నం

- హైదరాబాద్ లో ఇంటర్ కాంటినెంటల్ కప్ ఫుట్ బాల్ టోర్నీ
- తెలంగాణ తరపున జట్లకు, ఆటగాళ్లకు స్వాగతం పలికిన సీఎం
- హైదరాబాద్‌లో టోర్నమెంట్ నిర్వహించడం సంతోషంగా ఉందని వ్యాఖ్య
- అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం



6లో..

# వేలేరుపాడ ముంపు ప్రాంతాల ప్రజలను తరలింపు





పోలవరం (ప్రశ్న న్యూస్ )నేడు వెలేరుపాడు మండలం ముంపు ప్రభావిత ప్రాంతాలను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పర్యటించారు ఈ కార్యక్రమంలో గోదావరి ఒకటో ప్రమాద హెచ్చరిక జారీ చేయకముందే ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, నిత్య అవసరాల సరుకులు అన్ని ప్రజల వద్దకు చేరాలనిముంపు ప్రాంతాలకు వెళ్లే రహదారులు పూర్తిగా పాడైపోయి ఉన్నాయి వాటిని తక్షణమే మరమ్మతులు చేసి రాకపోకలు సాగేలా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అధికారులను ఆదేశించడం జరిగింది పర్యావరణ పరిరక్షణ మా నినాదం అంటూ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మెరకు మండల వైస్ ప్రెసిడెంట్ మేచినేని సంజయ్ ఇంటి వద్ద మొక్కల పంపిణీ కార్యక్రమం చెయ్యటం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ మండల అధ్యక్షులు గణేసుల ఆదినారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు

# కాల అనుకూల వ్యాధులపై సమీక్ష సమావేశం




జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణం లో మంగళవారం రోజు స్థానిక ఐడిఓసి కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్,హెల్త్ సూపర్వైజర్లకు కీలక జనత కాలా అనుకున్న వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.గడిచిన మూడు నాలుగు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు వరదలు వాటి వలన వచ్చే వ్యాధులు తీసుకుని జాగ్రత్తలపై సమావేశంలో చర్చించారు డాక్టర్ సమీయుద్దీన్ మాట్లాడుతూ ఒకటే కాకుండా చికెన్ గున్యా మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు 8 హాట్స్పాట్లను గుర్తించి దోమల అభివృద్ధి జరగకుండా కట్టడి చేసి జ్వరాలు రాకుండా అరికట్టాలన్నారు.జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 730 స్కూల్లో దాదాపుగా 24 72 మంది విద్యార్థులకు ఐస్క్రీనింగ్ చేశారు.గుర్తించిన పిల్లలను రిఫ్లెక్షన్ ఎర్రర్స్ కంటి సంబంధిత వ్యాధులు ఉన్నట్లయితే వారికి జాతీయ అందత్వ నివారణ కార్యక్రమం ద్వారా కంటి అద్దాలు పంపిణీ చేయబడతాయి.రాష్ట్రంలో మంకీ బాక్స్ గురించి వార్తలు వస్తున్నందున జిల్లాలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వరదల ఉధృతి కారణంగా నీరు నిలిచే అవకాశం ఉన్నచోట దోమల పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ డాక్టర్ ఏ శ్రీనివాస్ డాక్టర్ జైపాల్ రెడ్డి ఏ ఎంవో సత్యనారాయణ డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ హెచ్ ఎం రవీందర్ హెల్త్ ఎడ్యుకేటర్లు భూమేశ్వర్ తరాల శంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ కాంట్రాక్ట్, ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం

## నిందితుడిపై కేసు నమోదు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సబ్ కాంట్రాక్ట్, ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్న కేటుగాడి ఉదంతం వెలుగులోకి వచ్చింది. సబ్ కాంట్రాక్ట్, సెంట్రల్ గవర్నమెంట్ లో ఉద్యోగాలు పేరుతో నిరుద్యోగులను టార్గెట్ చేసుకున్న హిమాన్షు డింగ్రే అనే వ్యక్తి పలువురిని నిలువునా ముంచేశాడు. సెంట్రల్ గవర్నమెంట్ లో సబ్ కాంట్రాక్టులు, ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి రూ. లక్షల్లో మోసం చేశాడు. డైరెక్ట్ గా సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాల ఫేక్ జాయినింగ్ లెటర్స్, నకిలీ సంతకాలు పెట్టి మాయలో దింపి లక్షల వసూలు చేస్తున్నాడు ఆ కేటుగాడు. నిందితుడు హిమాన్షు డింగ్రే పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు పోలీసులు. బాధితులు శ్రీనివాస్ మూర్తి, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం న్యూఢిల్లీ కి చెందిన కేహెచ్ ఇన్ఫ్రాటెక్ ప్రోపరేటర్ హిమాన్షు డింగ్రేకు హైదరాబాద్ లో సుచిత్ర ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ మూర్తికి కొన్నేండ్ల కిందట పరిచయం ఏర్పడింది. కేంద్ర సంస్థల్లో ఎలెక్ట్రిక్, మ్యాన్ పవర్ సప్లై ,ఎలెక్ట్రికల్ మీటర్, కేబుల్ వర్క్స్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల ప్రాజెక్టులో తనకు కాంట్రాక్ట్ ఉందని, తెలంగాణ, ఏపీలలో కూడా చేయాలంటే తన వద్ద సబ్ కాంట్రాక్ట్ తీసుకుంటే డబ్బులు సంపాదించుకునేందుకు అనువుగా ఉంటుందని నమ్మించాడు. దీంతో కొంపల్లిలోని స్వాగత గ్రాండ్ హోటల్లో హిమాన్షు డింగ్రేకు శ్రీనివాస్ మూర్తి ఇతరులతో కలిసి రూ. 35 లక్షల వరకు అప్పగించారు. రోజులు కావస్తున్నా హిమాన్షు తప్పించుకొని తిరుగుతుండడంతో అనుమానం వచ్చి ఆరా తీయగా అతను కొన్ని అనివార్య కారణాల వల్ల కాంట్రాక్ట్ లు ప్రస్తుతం ఇవ్వలేకపోతున్నానని తెలిపాడు. అందుకు శ్రీనివాస్ మూర్తి తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడుగగా డబ్బులు ఇవ్వలేను కానీ కొంత సొమ్ము పెట్టుకుంటే కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని తెలిపాడు. దాంతో శ్రీనివాస్ మూర్తి తన బంధువుకు





ఉద్యోగం ఇప్పించమని కోరగా ఆ బంధువును ఇంటర్వ్యూ పేరిట డిల్లీ తీసుకెళ్ళి ఐఆర్ టీసీ సంస్థలో ఒక అధికారితో కల్పించి ఫేక్ లెటర్ ని ఇప్పించి రూ. 5 లక్షలు తీసుకున్నాడు. పోస్టింగ్ ఖరగ్ పూర్ అని చెప్పి అక్కడికి వెళ్ళి జాయిన్ అవ్వమని తెలిపాడు. ఆ బంధువు ఖరగ్ పూరీ వెళ్ళి ఆ లెటర్ చూపించగా అక్కడి అధికారులు అది నకిలిది అని తేల్చారు. దీనితో బిత్తరపోయిన ఆ బంధువు శ్రీనివాస్ మూర్తికి తెలియజేయగా అతను హిమాన్షు డింగ్రేని నిలదీయగా మళ్ళీ ఏదో కట్టుకథ చెప్పి తప్పించుక తిరుగుతున్నాడు. డబ్బుల తిరిగి ఇవ్వమని అడుగగా ఈ రోజు రేపు అంటూ కాలం వెళ్లదీస్తున్నాడు. విసుగుచెందిన శ్రీనివాస్ మూర్తి తనకు న్యాయం చేయమని పేట్ బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించాడు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులకు చేయూత



ఏటూరు నాగారం(ప్రశ్నన్యూస్) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఏటూరు నాగారం నందు వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ వారు1,40,000 విలువ కలిగిన 20 డ్యూయల్ డెస్క్ బెంచీలను డొనేట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎటూర్ నాగారం శివం ఉపాధ్యాయ హాజరై వారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాషింగ్టన్ తెలుగు అసోసియేషన్ బృందం ఈ పాఠశాలను ఎన్నుకొని విద్యార్థుల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని డబుల్ డెస్క్ బెంచీలను ఇవ్వడం చాలా మంచి విషయం అని వారిని అభినందిస్తూ పాఠశాల విద్యార్థులు ఈ వనరులను ఉపయోగించుకొని క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని పిలుపునిచ్చారు దాతల యొక్క సహకారంతో పాఠశాలను మరింతగా అభివృద్ధి చేయాలని హాజరైన తల్లిదండ్రులకి సూచించారు.తర్వాత విద్యార్థుల యొక్క అభ్యసన ప్రగతిని పరిశీలించి విద్యార్థులను అభినందించటం జరిగింది మరియు విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానం పొంది ఉపాధ్యాయులకి తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు అంతేకాకుండా విద్యార్థులు క్రీడలలో నైపుణ్యం సాధించి శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ బాధ్యులు పన్యాల నాగార్జున రెడ్డి, రాజేష్ ,గిరీష్ రావు అలినేని, నితీష్ కుమార్ గొల్యాల ను అభినందిస్తూ ప్రతినిధిగా వచ్చినటువంటి బద్దం సుదర్శన్ రెడ్డి గారిని పాఠశాల యాజమాన్యం సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎటూరునాగారం స్కూల్ కాంప్లెక్స ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు సర్,ఉపాధ్యాయులు రమాదేవి, రాంబాబు ,సారంగపాణి,గ్రామ పెద్దలు చిన్నకేశవులు, విశ్వనాథ్ , తిరుపతమ్మ ,పెండ్యాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి

# విశ్వబ్రాహ్మణులకు సన్మానం



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ నూతన కమిటీకి సన్మానం మంగళవారం రోజున మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పత్రిక మిత్కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పెద్దపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ నూతన కమిటీకి సన్మానం మంగళవారం రోజున మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్జీ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంగం నూతనంగా ఎన్నికైన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు నూతనంగా ఎన్నికైన వారు అధ్యక్షులు కొమరో జూ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ములకల రాజశేఖర్ అధ్యక్షులు తంగళ్ళపల్లి మధుకర్ ఉపాధ్యక్షులు బోనాల రవీందర్ కనపర్తి సత్యనారాయణ గార్లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్ మంథని ప్రచార కమిటీ చైర్మన్ వడ్ల శ్రీనివాస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్ టౌన్ యూత్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ బీసీ సెల్ మండలప్రధాన కార్యదర్శి గుండా రాజు టౌన్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శికందుకూరి రామ్మూర్తి బీసీ ఫెడరేషన్ కులాల సమితి మంథని నియోజకవర్గం కన్వీనర్ కావేటిసమ్మయ్య కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ వంగల తిరుమలేష్ కొరవీణ కుమార్ గుండోజు ప్రవీణ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు సెల్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్జీ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంగం నూతనంగా ఎన్నికైన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు నూతనంగా ఎన్నికైన వారు అధ్యక్షులు కొమరో జూ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ములకల రాజశేఖర్ గౌరవ అధ్యక్షులు తంగళ్ళపల్లి మధుకర్ ఉపాధ్యక్షులు బోనాల రవీందర్ కనపర్తి సత్యనారాయణ గార్లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్ మంథని ప్రచార కమిటీ చైర్మన్ వడ్ల శ్రీనివాస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్ టౌన్ యూత్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ బీసీ సెల్ మండలప్రధాన కార్యదర్శి గుండా రాజు టౌన్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శికందుకూరి రామ్మూర్తి బీసీ ఫెడరేషన్ కులాల సమితి మంథని నియోజకవర్గం కన్వీనర్ కావేటిసమ్మయ్య కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ వంగల తిరుమలేష్ కొరవీణ కుమార్ గుండోజు ప్రవీణ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



ఏటూరు నాగారం(ప్రశ్నన్యూస్) ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఖాళీగా ఉన్న ఆర్థిక శాస్త్రం, వాణిజ్య శాస్త్రం, జంతు శాస్త్రం, వృక్షశాస్త్రం, మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్ట లలో బోధించే అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో జనరల్ క్యాటగిరి వారికి ఓబిసి క్యాటగిరి వారికి 55% మార్కులు మరియు ఎస్సీ ఎస్టీ లకు 50 శాతం మార్కులు సాధించినవారు అర్హులు అన్నారు. ఈ నెల 5వ సెప్టెంబర్ 2024 తారీకు వరకు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. పీహెచ్డీ, నెట్, సెట్ అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని, ఎంపిక కోసం ఇంటర్వ్యూ మరియు డెమో క్లాస్ నిర్వహించబడుతుందని, ఇంటర్వ్యూ మరియు డెమో తేదీలు అభ్యర్థులకు ఫోన్ల ద్వారా తెలియజేయబడుతుందని అభ్యర్థులు దరఖాస్తులను స్వయంగా కళాశాలలో 5 సెప్టెంబర్2024 తేదీ 4.30 లోపు సమర్పించవలయునని తెలియజేశారు. పూర్తి వివరాలకు ఈ ఫోన్ నెంబర్ కు 7093084347, 9490119483 సంప్రదించగలరని తెలిపారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో

# అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలో గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు అర్హులైన వారి నుండి ద ॅ ం ॅ ఖ ా స ॅ ు ్త ల న ు ఆహ్వానిస్తుందని,కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల వివరాలు పొలిటికల్ సైన్స్01,కామర్స్ 03, మ్యాథమెటిక్స్01, కెమిస్ట్రీ 01, కంప్యూటర్ సైన్స్%ు% అప్లికేషన్స్01, బోటనీ 01, జువాలజీ01 సబ్జెక్టులలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. పోస్టు గ్రాడ్యుయేషన్ లొ కనీసం 55 శాతం మార్కులు ఉండి,ఎస్సీ,ఎస్టీలకు 50శాతం మార్క్స్ ఉండాలన్నారు.నెట్, సెట్,పీహెచ్డీ కలిగిన అభ్యర్థులకు, టీచింగ్ లో అనుభవం ఉన్నవారికి వెయిటేజ్ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలలో 04-09-2024 నుండి 09-09-2024 వరకు కాలేజీ సమయంలోనే బయోడేటా, ఒక సెట్ సర్టిఫికెట్లు జిరాక్స్ పత్రాలు సమర్పించి 11 వ తేదీన ఉదయం 10.00 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటుగా నేరుగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు హాజరు కావాలని తెలిపారు. అర్హతలు కలిగి టీచింగ్ లో అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.వివరాలకు ప్రభుత్వ మహిళా కళాశాల కార్యాలయం 9505305818 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

# రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది

## రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్



ధర్మపురి(ప్రశ్న న్యూస్) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ధర్మపురి మండలం దోనూర్ గ్రామంలో 15 లక్షల వ్యయంతో, కమలాపూర్ గ్రామంలో 11 లక్షల వ్యయంతో, నేరెళ్ళ గ్రామంలో 34 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎరువుల గోదాములను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ,రైతులకు మేలు చేసే ఇట్టి ఎరువుల గోదాములను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని,రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని,ఎరువుల విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని, రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని,రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల వరకు రుణాలను మాఫీ చేయడం జరిగిందనీ,రుణాలు మాఫీ కానీ రైతులు ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని,రుణమాఫీ కానీ రైతుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని వాటిని త్వరలోనే పరిష్కరించి రుణ మాఫీ వారికి వర్తింప చేస్తామని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను వందకు వంద శాతం అమలు చేయడం జరుగుతుందని,ఈ ప్రాంతానికి సంబంధించి లిఫ్ట్ లను కూడా గత ప్రభుత్వ అనాలోచిత విధానాల వలన పూర్తిగా నిర్లక్ష్యానికి గురికావడం జరిగిందని,ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వాటికి మరమ్మతులు చేసి పునరుద్ధరిస్తామని,2016 లో ప్రారంభమైన రోళ్ళ వాగును గత ప్రభుత్వ హయంలో పూర్తి చేయలేదని,దానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి కొన్ని ఇబ్బందులు ఉన్నట్లు నా దృష్టికి తీసుకురావడం జరిగిందనీ,అట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ తో మాట్లాడి దాన్ని పూర్తి చేస్తామని,అదే విధంగా పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి ధర్మపురి నియోజకవర్గ ప్రాంత రైతాంగానికి నీరు అందిస్తామని ఈ సంధర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జిలతో

# విద్యుత్ కార్యాలయం ముందు నిరసన



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగులు పదోన్నతుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ కు బదులుగా మెరిట్ కమ్ సీనియరీటిని విద్యుత్ శాఖలో అవాలంబిస్తున్నారని ఆరోపిస్తూ ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సబ్ డివిజన్ కార్యాలయం ఏదుట నల్లా బ్యాడ్జిలతో నిరసన తెలియజేసారు.రిజర్వేషన్ ప్రకారం పదోన్నతులు కల్పించాలని ఎస్సీ ఎస్టీ విద్యుత్ శాఖ సంఘ%శీ% నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కార్యదర్శి.యన్.బాలు నాయక్, ఏ డి ఈ జవహరలాల్ నాయక్,తిరుపతి, ప్రకాష్,భద్రయ్య, రాంజీ,సదయ్య తదితరులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సర్వేనెంబరు 1 నుండి 220 వరకు కోర్టు పరిధిలో ఐలాపూర్ భూములు

## కోర్టు ఉత్తర్వులను అనుసరించాలి

## భూ స్వరూపము మార్చొద్దు

## ఉల్లంఘిస్తే చట్టరీత్యా శిక్షార్హులు

## అమీన్పూర్ తహసీల్దార్ రాధ ప్రకటన



అమీన్పూర్ (ప్రశ్నన్యూస్) అమీన్పూర్ తహసిల్దార్ రాధ పత్రికా ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా అమీన్పూర్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలోని సర్వే నంబరు ఒకటి నుండి 220 వరకు ఉన్నటువంటి భూములు కోర్టు పరిధిలో ఉన్నందున ఆక్రమించుటకు గానీ భూ స్వరూపాన్ని మార్చడం గానీ చేయవద్దని ఈ భూముల విషయంలో కోర్టు ఉత్తర్వులను అనుసరించి నడుచుకోవాలని లేనిచో చట్టపరంగా శిక్షార్హులు అవుతారని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు
# అవగాహన కల్పించండి



**మద్దికేర** ప్రస్తుత వర్షాకాలం సీజన్ నందు సీజనల్ వ్యాధుల పట్ల ఆశా వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య అధికారులు తెలియజేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మద్దికేర వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి,డాక్టర్ రాగిణి ల ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు మంగళవారం ఆశాడే కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ వర్షాలు అధికంగా పడుతున్న దృష్ట్యా క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు,హెల్త్ ప్రొవైడర్లు గృహాలకు వెళ్లి సీజనల్ వ్యాధులైన అతిసార,మలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా వ్యాధులపై అవగాహన కల్పించాలని,ప్రజలు నీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యులు తెలియజేశారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో నిర్వహించే జాతీయ పౌష్టికాహార మాసోత్సవంపై అంగన్వాడి కార్యకర్తలతో కలిసి ప్రజల్లో పోషకాహార లోపాల వల్ల కలిగే వ్యాధులు పై అవగాహన కలిగించాలని సూచించారు. అలాగే సెప్టెంబర్ 17వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై ప్రజల్లో అవగాహన కలిగించాలని తెలిపారు. తుఫాను ఉన్నందున గర్భిణీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,కాన్పుకు గర్భిణీలను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాని,కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు గాని రెఫర్ చేసి కాన్పులు సుఖంగా అయ్యేటట్లు చూడాలని ఆశా కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా,ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, సూర్యనారాయణ ఆరోగ్య కార్యకర్తలు, హెల్త్ ప్రొవైడర్లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ఆసుపత్రిని పరిశీలించిన కలెక్టర్



**సిద్దిపేట**జ్వరంతో ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లను ఆలస్యం చేయకుండా వెంటనే డెంగ్యూ పరీక్ష నిర్వహించి ట్రీట్మెంట్ అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ గజ్వేల్ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఔట్ పేషెంట్ రిజిస్టర్, రక్త పరీక్షల ల్యాబ్, జర బాధితుల చికిత్స గది, మందులగది, డయాలసిస్, ఎస్ఎన్ సియు చిల్డ్రన్స్ వార్డులను తనికి చేసి రోగులకు అందుతున్న సేవలపై రోగులతో మాట్లాడి నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని త్వరలోనే వ్యాధులు నయమస్తాయని తెలిపారు. వానాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ఆస్పత్రిలోని వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఆసుపత్రికి వివిధ జ్వరాలతో వచ్చిన వారికి ఆలస్యం చేయకుండా ర్యాపిడ్ టెస్టులు నిర్వహించి డెంగ్యూ నిర్ధారణకు ఎలిసా టెస్ట్ పంపించి వైద్య సేవలు అందించాలని అన్నారు. మెడిసిన్ స్టోర్ లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఏదైనా మెడిసిన్ పూర్తిగా అయిపోక ముందే స్టాక్ తెప్పించుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్స్పైరీ అయిన మందులను ఉపయోగించరాదని ఉన్నారు. నాలుగు సైకిల్స్ లలో అందిస్తున్న డయాలసిస్ సేవలు ఆస్పత్రి పరిధిలో నమోదైన 80 మంది డయాలసిస్ పేషెంట్లకు ప్రతిరోజు 5 సైకిల్స్ చొప్పున 40 మందికి డయాలసిస్ నిర్వహించాలని, ఎస్ ఎన్ సి ఎల్ చిన్నపిల్లల వార్డులో అప్రమత్తంగా ఉండి నవజాత శిశువులకు ఇంక్యుబేటర్ సేవలు అందించాలని, ఆసుపత్రిలో సానిటేషన్ కార్యక్రమాలు రెగ్యులర్ గా నిర్వహించి ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ సాయి కిరణ్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట గజ్వేల్ ఆర్డీవో బలిసిలాల్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, తాసిల్దార్, ఎంపీడీవో ఉన్నారు.

## చెంచు గిరిజన సమస్యలు
# పరిష్కరించాలి

నంద్యాల జిల్లా శ్రీశైల మండలం శ్రీశైలం ఐటీడీఏ ఇంచార్జ్ పీవో రమేష్ బాబు కు కొమరం




భీమ్ చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం కుడుముల వెంకటేశ్వర్లు ఆయనను కలసి వినతి పత్రం ఇచ్చి చెంచు గుడాల్లో సమస్యలను పరిష్కరించాలని ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వల్ల పూరి గుడిసెలు పూర్తిగా పడిపోయి నివాసం ఉండడానికి అనుకూలంగా లేకుండా పూర్తిగా పాడైపోయాయని చెంచు గిరిజనులు అందరికీ ఇండ్ల మీదికి తారుబాలు పట్టాలు మంజూరు చేయాలని.ఆహారం వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలని. పెదారుట్లలో నివాసముంటున్న చెంచు గిరిజనులు పునరావాస రియాక్టేషన్ కింద ఫారెస్ట్ అధికారులు వారికి పునరావసం కల్పించి వారిని ఆదుకుంటా చెప్పారు. అయితే దోర్నాల మండలం సంబంధించిన వీఆర్వో వెంకటయ్య పెదారుట్లలో చెంచులు లేరని రాయడంతో పెదారుట్ల నివాసముంటున్న చెంచు గిరిజనులకు ఆధార్ కార్డు రేషన్ కార్డు ఇంటి పట్టా పొలం పట్టా ఓటర్ కార్డు బ్యాంకు బుక్కు పెద్దారట్లో ఉన్నప్పటికీ అది వీఆర్వోయి వెంకటయ్య అవేవి పట్టించుకోకుండా అక్కడ లేరు అని సర్టిఫికెట్ ఇచ్చారని. పి ఓ గారికి చెప్పటంతో స్పందించిన పి ఓ సంబంధించిన అధికారులకు రాస్తానని కచ్చితంగా పెదారుట్లో చెంచు గిరిజనులకు సాయం అందేలా చూస్తానని ఆయన తెలిపారు.

ఆయన కలిసిన వారి కొమరం భీమ్ చెంచు ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం నాయకులు కుడుముల భ్రమరాంబ కన్నా గంగయ్య లక్ష్మీదేవి పోతమ్మ బయన్న మార్తమ్మ సువార్త తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దాం

**– ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల** శాంతి కమిటీ సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎస్పీ అఖిల్ మహాజన్.గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై చర్చించేందుకు వినాయక విగ్రహాల మండపాల బాధ్యులు, ఆయా శాఖల అధికారులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, ముస్లిం, క్రైస్తవ ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్లు జిందం కళ, రామతీర్థం మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజలంతా ఐక్యమత్యంతో చేసుకోవాలని కోరారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఇతర దేశాలకు ఆదర్శ ప్రాయంగా నిలుస్తున్నాయని వివరించారు. పండుగకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. మండపాల నిర్వాహకులు, యువత అధికారులు చెప్పే సలహాలు పాటించాలని సూచించారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ నిబంధన మేరకు రెండు సౌండ్ బాక్స్ లు పెట్టుకోవాలని, నిర్వహకులు ఏ రోజున నిమజ్జనం చేస్తున్నారో పోలీస్ శాఖ వారికి తెలియజేయాలని సూచించారు. హైదరాబాదులో ఇప్పటికే వినాయక నవరాత్రి ఉత్సవాలపై సీఎం సమావేశం నిర్వహించారని గుర్తు చేశారు. ఏ ఇబ్బంది ఎదురైనా తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఉత్సవాలు ప్రారంభం నుంచి నిమజ్జనం అయ్యేదాకా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల, వేములవాడ లో 18 మంది చొప్పున జాలర్లను నియమిస్తామని ఆ శాఖ అధికారులు తెలుపగా, మరో పది మందిని రిజర్వ్ లో వుంచి, లైఫ్ జాకెట్లు సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 108, 24లీ7 క్విక్ రెస్పాన్స్ టీంలు, మందులు అందుబాటులో ఉంటాయని డీఎంహెచ్ఓ వసంతరావు తెలిపారు.ఎక్సైజ్, అగ్ని మాపక శాఖలు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు.నిర్ణీత సమయానికి నిమజ్జనం చేయాలి జిల్లాలోని అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా తమ మండపం, విగ్రహం ఎత్తు, ఏ రోజున నిమజ్జనం చేస్తారో వివరాలు ఇవ్వాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఆయా తేదీల్లో విగ్రహాలను నిర్ణీత సమయానికి తరలించి, రాత్రి రెండు గంటల వరకు నిమజ్జనం చేసేలా అందరూ సహకరించాలని కోరారు. ప్రతి మండపం వద్ద ప్లాస్టిక్ డ్రమ్లలో నీరు, ఇసుక నిలువ ఉంచాలని సూచించారు. పోలీస్ శాఖ వారి వెబ్సైట్ లో వివరాలు నమోదు చేయాలని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. వారికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇక్కడ వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మున్సిపల్ కమిషనర్లు మిర్జా ఫసహత్ అలీ బేగ్, సంపత్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులు క్రమం తప్పకుండా
# కళాశాలకు హాజరవ్వాలి..

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్** వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని సరైన కారణం లేకుండా వారికి సెలవు మంజూరు చేయరాదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాస్టల్ వార్డెన్లను, సంక్షేమ అధికారులను ఆదేశించారు.సుభాష్ నగర్ లోని ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. తరగతులకు క్రమం తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. కారణం లేకుండా కళాశాలకు వెళ్లకుండా హాస్టల్లో ఉండకూడదని అన్నారు. హాస్టల్లో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వార్డెన్లు రోజువారీగా కళాశాలకు హాజరవుతున్న విద్యార్థుల వివరాలను తప్పక నమోదు చేయాలని అన్నారు. వసతి గృహంలో ఖాళీగా ఉన్న భవనాలను పరిశీలించిన కలెక్టర్ వాటికి అవసరమైన మరమ్మతులు చేయించి ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని తెలిపారు. హాస్టల్లో వినియోగంలో లేని శుద్ధజల ప్లాంట్ ను పరిశీలించారు. వారం రోజుల్లోగా ప్లాంట్ కు మరమ్మతులు చేసి విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించాలని ఎస్సీ సంక్షేమ అధికారిని ఆదేశించారు. సందర్శనలో ఎస్సీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగలేశ్వర్ పాల్గొన్నారు.

### చామనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. ఈ కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న మహిళల వివరాలను రిజిస్టర్లో పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఆరోగ్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. యోగ కేంద్రాన్ని పరిశీలించారు. ఫార్మసీలో అందజేస్తున్న మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి థైరాయిడ్ మాత్రలను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్వో ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వైద్య సిబ్బంది హిమోగ్లోబిన్ పరీక్ష చేశారు. కార్యక్రమంలో డిఎంహెచ్వో సుజాత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హరీష్ రావు ఎఫెక్ట్
## 10 మందిపై బదిలీ వేటు..



**హైదరాబాద్** పాలమాకుల గురుకుల విద్యార్థినుల ధర్నాకు దిగివచ్చింది ప్రభుత్వం.10 మందిపై బదిలీ వేటు వేసింది. తమ సమస్యలపై గళం విప్పి జాతీయ రహదారిపై ధర్నాకు దిగిన కేజీబీవీ విద్యార్థినుల ధర్నాపై ప్రభుత్వం స్పందించింది. శంషాబాద్ మండలంలోని పాలమాకుల కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో పనిచేస్తున్న పదిమందిని ఒకేసారి బదిలీ చేశారు. వీరిలో బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారు. పాఠశాల ఎస్ఓతో పాటు ఉపాధ్యాయులను వేరే చోట్లకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంగారెడ్డి జిల్లా పాలమకుల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ మంత్రి

## జాతీయ లోక్ అదాలత్‌ని
# సద్వినియోగం చేసుకోవాలి



**– పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎంఎస్ భారతి**

**పత్తికొండ :** ఈనెల 14వ తేదీన జరిగే జాతీయ లోకాదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎంఎస్ భారతి తెలిపారు. మంగళవారం పత్తికొండ కోర్టు లోని మండల న్యాయ సేవాధికార కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.... దేశంలోని వివిధ కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసులను దృష్టిలో పెట్టుకొని భారత సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) 1987 సంవత్సరంలో జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు చేసిందన్నారు. ఈ లోక్ అదాలత్ కార్యక్రమంలో పెండింగ్ లో ఉన్న కేసులను మరియు కోర్టులో వ్యాజ్యానికి ముందు దశలో ఉన్న కేసులను పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. చాలా రోజుల నుండి ఉన్న ఆస్తి తగాదాలు, ప్రొనోట్, చెక్ బౌన్స్ తో పాటు పెండింగ్ లో ఉన్న సివిల్ కేసులను పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో చాలా కేసులు పరిష్కారానికి వచ్చాయని తెలిపారు. రాజీ అయ్యే క్రిమినల్ కేసులు కూడా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. పత్తికొండ కోర్టులో దాదాపు రెండు వేలకు పైగా కేసులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. రాజీమార్గమే....రాజ మార్గమని, కాక్షిదారులు లోక్అదాలత్ ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్అదాలత్ గురించి పూర్తి సమాచారం కోసం కక్షిదారులు న్యాయవాదిలను లేదా పోలీస్ స్టేషన్ లో పోలీసులను సంప్రదించి తెలుసుకోవచ్చని తెలిపారు.

## కలకత్తాలో డాక్టర్ పై జరిగిన అత్యాచార హత్య ఘటన నిందితులను



## కఠినంగా శిక్షించాలి

**పరవాడ** కలకత్తాలో డాక్టర్ మౌమిత పై హత్యచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కలకత్తా మహా నగరంలో డాక్టర్ మౌమిత ను అమానవీయంగా హత్య చేసినటువంటి దోషులను శిక్షించాలని డాక్టర్ మౌమితకు న్యాయం జరిగేలా చూడాలని

## సెప్టెంబరు 9న శ్రీ తిరుమలనంబి
# 1051వ అవతార మహోత్సవాలు

**తిరుమల** ప్రముఖ వైష్ణవాచార్యులు శ్రీ తిరుమలనంబి 1051వ అవతార మహోత్సవం సెప్టెంబరు 9వ తేదీ తిరుమలలోని దక్షిణ మాడ వీధిలో గల శ్రీ తిరుమలనంబి ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శ్రీ తిరుమలనంబి ఆలయంలో ఉదయం 9.30 గంటల నుండి 16 మంది ప్రముఖ పండితులు శ్రీ తిరుమల నంబి జీవిత చరిత్రపై ఉపన్యసించనున్నారు.శ్రీవారి భక్తాగ్రేసరులలో ఒకరైన శ్రీ తిరుమలనంబి శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తీర్థ కైంకర్యం ప్రారంభించారు. వీరు భగవద్రామానుజుల వారికి స్వయాన మేనమామ, గురుతుల్యులు. వీరు రామానుజుల వారికి రామాయణ పఠనం చేశారని పురాణాల ద్వారా తెలుస్తోంది.ఆచార్య పురుషుడిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ తిరుమలనంబికి సంబంధించిన ఒక కథ ప్రచారంలో ఉంది. తిరుమలనంబి శ్రీవేంకటేశ్వరస్వామివారి అభిషేకానికి సంబంధించిన పవిత్రజలాలను తిరుమల ఆలయానికి 8 కి.మీ దూరంలో ఉన్న పాపవినాశనం తీర్థం నుండి తీసుకొచ్చేవారు. ఒకరోజు ఆయన పాపవినాశనం నుండి నీటిని కుండలో తీసుకొస్తుండగా సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరస్వామివారు తిరుమలనంబి భక్తిని పరీక్షించాలని భావించి ఒక వేటగాని రూపంలో వచ్చి దాహంగా ఉందని, తాగడానికి నీళ్లు కావాలని అడిగారు. ఈ పవిత్రజలాలు స్వామివారి అభిషేకం కోసమని చెప్పి ఇచ్చేందుకు తిరుమలనంబి తిరస్కరించారు. అంతట వేటగాని రూపంలో ఉన్న స్వామివారు రాయి విసిరి కుండకు చిల్లుచేసి నీరు తాగారు.అందుకు తిరుమలనంబి బాధపడుతూ "వయోభారం కారణంగా నేను తిరిగి అంతదూరం పాపవినాశనం వెళ్లి స్వామివారికి అభిషేకజలం తీసుకురావడం సాధ్యంకాదు, ఈ రోజు నేను స్వామివారికి అభిషేకం చేయలేకపోతున్నా" అని దు:ఖించారు. అంతలో వేటగాని రూపంలో ఉన్న స్వామివారు "చింతించకు తాతా నేను నీ పూజకు తప్పకుండా సహాయం చేస్తా" అని తెలిపి తన చేతిలోని విల్లును ఆకాశంలోనికి ఎక్కుపెట్టి బాణం వదిలారు. వెంటనే వినీలాకాశం నుండి ఉరుకుతూ నీటిధార భూమికి వచ్చింది. "ఇకపై ఈ జలాన్నే నా అభిషేకానికి వినియోగించు" అని ఆ వేటగాని రూపంలో ఉన్న స్వామివారు అదృశ్యమయ్యారు. అప్పుడు తిరుమలనంబి సాక్షాత్తు స్వామివారే బాలుని రూపంలో ప్రత్యక్షమయ్యారని గ్రహించారు. ఆనాటి నుండి నేటి వరకు ఈ తీర్థాన్నే స్వామివారి అభిషేకానికి వినియోగిస్తున్నారు. ఆకాశం నుండి వచ్చినందువల్ల ఈ తీర్థానికి ఆకాశగంగ అని నామధేయం ఏర్పడింది.

# అమీన్ పూర్‌లో కూల్చివేతలు

**సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో హైడ్రా సూచనల మేరకు రెవెన్యూ అధికారుల కూల్చివేతలు కొనసాగాయి. సర్వే నెంబర్ 119 అక్రమ నిర్మాణాలతో పాటు అక్రమంగా వేస్తున్న వెంచర్ లోని ప్లాట్లను జేసీబీలతో కూల్చివేసారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. కిష్టారెడ్డి పేటలోని 164 సర్వే నంబర్ లోని అక్రమకట్టడాల కూల్చివేతలకు రంగం సిద్ధంఅచింది. అమీన్ పూర్ లోని సర్వే నంబర్ 1056, 993, 462 లో వేర్వేరుగా కూల్చివేతలు చేపట్టనున్నట్లు సమాచారం.

## ముళ్లపొదల్లో పసికందు
# తల్లిని గుర్తించిన స్థానికులు

**మేడ్చల్** పుట్టిన కొద్ది క్షణాల్లోనే పసికందు ముళ్ళపొదలో లభించిన దారుణ ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో జరిగింది. స్థానికుల కథన ప్రకారం సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో గౌడవెల్లి గ్రామ పరిధిలో రైల్వేగేట్ ఆవల ఉన్న ముళ్ల పొదల్లో శిశువు ఏడుస్తున్నట్టు అటుగా వచ్చిన ఆటో డ్రైవర్ గుర్తించాడు. లోపలికి వెళ్లి . బొడ్డుకూడ ఊదని ఆడ శిశువు పాలిథిన్ కవర్లో చుట్టి పడివేసినట్టు గుర్తించాడు. వెంటనే పక్కనే హోటల్ను నిర్వహిస్తున్న లక్ష్మి చెప్పాడు. వారు గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇచ్చారు. ఆయన అశా కార్యకర్త ఏఎన్ఎంకు తీసుకొని హుటాహుటీనా ఘటనా స్థలికి వెళ్లాడు. అందరూ కలిసి ఆ శిశువును ముళ్ల పొదల్లో నుంచి జాగ్రత్తగా బయటికి తీశారు. గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో శిశువు తల, చెంపకు అంటుకున్న చీమలను తొలగించడంతో ప్రదమ చికిత్స అందించి, మేడ్చల్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పోలీసులతో పాటు సీడీపీవోకు సమాచారం అందించారు. సీడీపీవో శారద శిశువును ఆరోగ్య కేంద్రానికి తరలించేలోపే అక్కడికి చేరుకున్నారు. వైద్యులు పాపకు తగిన వైద్యం అందించారు.ముళ్ల పొదల్లో పురిటి శిశువును పడవేసిన ఘటనపై ఆరా తీయగా పలువురు స్థానికేతరులు కోళ్లఫారంలో కార్మికులుగా పని చేసే తులసి(17), సంతోష్ (19) గురించి పోలీసులకు సమాచారం అందంచారు. వారిని పిలిపించి గట్టిగా మందలించడంతో తమ శిశువు అని ఒప్పుకున్నారు. నివాసం ఉన్న చోటనే ప్రసవించిన తులసి కొద్ది క్షణాల్లోనే ముళ్ల పొదల్లో పడవేసినట్టు స్థానికులు, పోలీసులు గుర్తించారు.

## సాధారణ పరిస్థితులు వచ్చే వరకూ
# ప్రభుత్వం అండగా ఉంటుంది

**అమరావతి :** వర్షాభావ స్థితిగతుల నుంచి సాధారణ పరిస్థితులకు చేరే వరకూ ప్రభుత్వం వరద బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఆకలిదప్పులకు ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని ఆమె స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం నుంచే భవనీపురం లలితానగర్ ప్రాంతంలో ముంపు ప్రాంతంలోని ప్రజలకు ఆహార పొట్లాలు, నీరు పంపిణీ చేశారు. మోకాళ్లలోతు పైన ఇంకా నీరు నిలిచి ఉండడంతో ట్రాక్టర్ పైన ప్రయాణం చేస్తే ఆ కాలనీ వాసులకు ఆహారం పంచారు. చిన్నారులు, మహిళలు, ప్రత్యేక ఇబ్బందికర పరిస్థితులున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు ముందుచూపు, అనుభవంతో ప్రాణ నష్టం లేకుండా బయటపడగలిగామన్నారు. నీరు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా ఆహారం అందించడంపైన ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఆమెతో పాటు గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా పాల్గొన్నారు.

## వరదనీటిలో మునిగి
# ప్రమాదవశాత్తు లైన్ మెన్ మృతి

**ఇబ్రహీంపట్నం** కృష్ణానది అకస్మాత్తుగా వచ్చిన వరదనీటిలో మునిగి విధి నిర్వహణలో ఉన్న పశ్చిమ ఇబ్రహీంపట్నంకు చెందిన విద్యుత్ శాఖ లైన్ మెన్ వజ్రాల కోటేశ్వరరావు (40) ప్రమాదవశాత్తు మృతిచెందారు.రెండు రోజుల క్రితం కిలేశపురంలో మూలపాడుకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ వద్ద బ్రేక్ డౌన్ మరమ్మతులు చేస్తుండగా ఆయన మృత్యువాత పడ్డారు. ప్రమాదస్థలం వద్ద ఉన్న లైన్ మెన్ మృతదేహాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం సందర్శించారు. జరిగిన ఘటనను ప్రభుత్వానికి నివేదించి బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. లైన్మెన్ మృతదేహాన్ని అక్కడినుంచి తరలించి, తక్షణమే పోస్టుమార్టం చేసి బాధిత కుటుంబానికి అప్పగించాలని ఆదేశించారు.

# వైకాపా హయంలో ఇరిగేషన్ అస్తవ్యస్తం

**నర్సాపురం** భారీ వర్షాలు , వరదలకు రైతులు నష్టపోకుండా పంట కాలువలు, డ్రైన్ల ఆధునీకరణ పనుల్ని ప్రభుత్వం త్వరలో చేపడుతుందని శాసనమండలి మాజీ చైర్మన్ ఎమ్మెస్ షరీఫ్ చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను టిడిపి ఇన్చార్జ్ ఫోత్తూరు రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడు లతో కలిసి ఆయన పరిశీలించారు . జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. తరువాత షరీఫ్ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఇరిగేషన్ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని మండిపడ్డారు.ఐదేళ్ల కాలంలో కనీసం పంట కాలువల్లో పూడిక పనులతో పాటు లాకులకు లాకులకు గ్రీజు కూడా పెట్టలేదని, ఈ కారణంగా కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు లోతట్టు ప్రాంతాలు ముంపు బారిన పడుతున్నాయిన్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పనులు జరిగేలా కృషి చేస్తానన్నారు.

# ఎరువు, పురుగు మందుల దుకాణాల తనిఖీ

**సి.బెళగల్** మండలంలోని పోలకల్ గ్రామంలోని ఎరువు పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు .పోలకల్ గ్రామంలో ఉన్న ఎరువు పురుగు మందుల దుకాణాలను అయినా శ్రీ సాయి రైతు సేవ కేంద్రం మరియు అన్నపూర్ణ ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసి పలు రికార్డులను రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం స్టాక్ నిల్వలను తనిఖీ చేశారు మండలంలో ఎక్కడ ఎరువుల కొరత లేదని రైతులకు అందుబాటులో అన్ని దుకాణాలయందు మరియు రైతు సేవా కేంద్రాల యందు ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి గారు తెలియజేశారు. అదేవిధంగా రైతులకు తప్పనిసరిగా బిల్లు ,రసీదు ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా ఎరువుల యొక్క నిల్వ ఈపాస్ యంత్రంలో ఫిజికల్ గా వ్యత్యాసం లేకుండా సరిగా ఉండేటట్లు చూసుకోవాలని డీలర్లకు వ్యవసాయ అధికారి గారు తెలియజేశారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో
# ఆకస్మిక తనిఖీలు



**దేవనకొండ** మండల కేంద్రంలో బాలికల కస్తూర్బా గాంధీ పాఠశాలలో గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ ఎం శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలు చేశారు. పాఠశాలలో విద్యార్థినీలను ఆయా సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్ ఓ ఆర్ వాటర్ పనిచేయటం లేదని, త్రాగునీరు సమస్య గురించి వెల్లడించారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను అతి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. భోజనమును పరిశీలించి తగు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇద్రుస్ బాష, పాఠశాల సిబ్బంది, పాఠశాల చైర్మన్ భర్త బంగి బాలు పాల్గొన్నారు.

# ఏపీ లో మరో కీలకం పథకం రద్దు

**అమరావతి** ఆంధ్రప్రదేశ్లో ఇంటింటికీ రేషన్ బియ్య పథకం డోర్ డెలివరీ రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎండీయూ వాహనాల వల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందని తెలిపారు. అయినా అన్ని ప్రాంతాల్లో ఇంటింటికీ వాహనాలు వెళ్లలేక వీధి చివరన వాహనాలు నిలిపడంతో అక్కడికి వెళ్లి ప్రజలు రేషన్ తెచ్చుకుంటున్నారని, అక్కడికి వెళ్లిన ప్రజలు రేషన్ దుకాణానికి వెళ్లలేరా అనే చర్చ కూడా జరిగింది. అంతేకాకుండా వాహనాల ద్వారా అక్రమంగా బియ్యం రవాణా కూడా జరిగిందని ప్రభుత్వం దృష్టికి నాదెండ్ల మనోహర్ తీసుకొచ్చారు. దీంతో ఇంటింటికీ పథకం రద్దు చేసి వాహనాలను, రేషన్ డీలర్లను ఎలా ఉపయోగించుకోవాలి అన్న దానిపై త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని సీఎం చంద్రబాబు అన్నారు

## ఇది ప్రభుత్వం సృష్టించిన విలయం

**నల్గొండ** సాగర్ ఎడమ కాలువ వద్దకు చేరుకున్న మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, సబితా ఇంద్ర రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నేతల బృందం. దెబ్బతిన్న ఎడమ కాలువ ప్రాంతాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ పార్టీ నేతలు. పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన ప్రజల్ని రైతులని ధైర్యం చెప్పింది బీఆర్ఎస్ పార్టీ. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో బీఆర్ఎస్ శాసనసభ్యులు బృందం రావడం జరిగింది. ఆపత్కాలంలో రాజకీయాలు చేయాల్సిన అవసరం మా పార్టీకి లేదు.ప్రజలకు ధైర్యం చెప్పవలసిన ముఖ్యమంత్రి రెండు రోజుల పత్తా లేకుండా పోయి తన తప్పును దాచిపెట్టుకోడానికి కెసిఆర్ పై మా పార్టీ పై విమర్శలు చేశారు. పెళ్లికి చావుకి తేడా తెలియని పరిస్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారు. ఓదార్పు కొచ్చారా సంబరాలకు వచ్చారా అర్థం కాలేదు. ఈ కాల్వకట్ట దెబ్బతినడానికి ప్రధానమైన కారణం ప్రభుత్వమే. రైతులు ఆధారాలు కూడా చూపిస్తున్నారని అన్నారు.ఖమ్మం జిల్లాకు సంబంధించిన మంత్రులు ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకుపోయేందుకు కాలువ కట్టమీద పోలీసులను పెట్టి తూములు మూసివేసి గాట్లకు వెల్డింగ్ చేసి నీళ్లు పోకుండా చేశారు. గేట్లకు వెల్డింగ్ చేయడం వల్ల కట్ట కొట్టుకుపోయిందని రైతులు ఆధారాలు చూపిస్తున్నారు. ఇది ప్రకృతి విలయంతో తెగిన కాలువ కాదు. కేవలం అధికార పార్టీ మంత్రులు చేసిన నిర్వాకం వల్లే తెగింది. ఖమ్మంలో నిన్న కొట్టుకుపోయి ప్రజలు చనిపోవడానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం. 9 గంటలు సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైంది. చీకటి పడ్డాక కాంగ్రెస్ పార్టీ మంత్రులు మొసలి కన్నీళ్లు కార్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. ప్రజలను గాలికి వదిలేసి ముఖ్యమంత్రి, మంత్రులు జల్సాల్లో మునిగితేలుతున్నారని ఆరోపించారు.ఇది ప్రభుత్వం సృష్టించిన విలయం, ప్రకృతి సృష్టించిన విలయం కాదు.పంట నష్టపోవడమే కాక మరో రెండు పంటలు వేయలేని పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ రైతులు తమపొలాలను బాగుచేస్తే చాలు మాకు ఎలాంటి డబ్బులు అవసరం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తిగా ఇసుక మేటలు పేరుకుపోయి రాళ్లు రంపలతో పొలాలు నిండిపోయాయి. ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కంటే ముందే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలలో ఉన్నారు. గతంలో ఇలాంటివి సమయంలో కేసీఆర్ నిద్రపోకుండా మంత్రులందరిని ప్రజల్లో ఉంచి పని చేయించేవారు. చేతగాని కాంగ్రెస్ దద్దమ్మ ప్రభుత్వం వల్లే ఇలా జరిగిందని రైతులు అంటున్నారు. ఇక్కడ జరిగిన నష్టానికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. పంట కొట్టుకుపోయిన పొలాలకు ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిన డిమాండ్లు ఇవి ,కొత్తవేమీ కాదని అన్నారు.

## 50 ఏళ్ళ క్రితం మా నాన్నగారు నా నుదుటిన దిద్దిన తిలకం ఇంకా మెరుస్తూనే ఉంది..

50 ఏళ్ల నుంచి నా నట ప్రస్థానం సాగుతూనే ఉంది- వెలుగుతూనే ఉంది..తెలుగు భాష ఆశీస్సులతో, తెలుగుజాతి అభిమాన నీరాజనాలతో పెనవేసుకున్న బంధం ఇది.. ఈ ఋణం తీరనిది.ఈ జన్మ మీకోసం.. మీ ఆనందం కోసం. నా ఈ ప్రయాణంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.ప్రస్తుతం తెలుగు నేలను వరద ముంచెత్తుతోంది. ఈ విపత్కర పరిస్థితులలో బాధాతప్త హృదయంతో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు., తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు నా బాధ్యతగా బాధిత ప్రజల సహాయార్థం విరాళంగా అందిస్తున్నాను.రెండు రాష్ట్రాలలో మళ్ళీ అతి త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మీ నందమూరి బాలకృష్ణ

## భారత్ ఆర్థిక వృద్ధిని 7 శాతానికి
# సవరించిన ప్రపంచ బ్యాంక్

**వాషింగ్టన్ :** భారత స్థూల జాతీయోత్పత్తి(జిడిపి)ని ప్రపంచ బ్యాంక్ సవరించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 7 శాతం ఉండొచ్చని అంచనా వేసింది. గతంలో 6.6 శాతం ఉండొచ్చని అంచనా వేసిన ప్రపంచ బ్యాంకు తాజాగా తన అంచనాను మార్చుకుంది. వ్యవసాయ రంగం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడ్డంతో ఈ అంచనా మార్చుకున్నట్లు తెలుస్తోంది. ప్రపంచ భౌగోలిక రాజకీయ సవాళ్లున్నప్పటికీ భారత్ ఆర్థిక వ్యవస్థ రాణిస్తుందని పేర్కొంది.ఇటీవలి ఆర్ బిఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష సమావేశంలో భారత్ తొలి త్రైమాసికంలో 7.1 శాతం వృద్ధి నమోదు చేయొచ్చని అంచనా వేసింది. కాగా ప్రపంచ బ్యాంక్ భారత వృద్ధి 7 శాతం ఉండొచ్చని పేర్కొంది.

## ఎల్,ఐ,సి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు.

**జమ్మికుంట** విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు చాలా ఉపకరిస్తాయని అటువంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎల్. ఐ. సి శాఖ వారికి అభినందనలు తెలియజేస్తున్నాని . జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ప్రధానోపాధ్యాయులు డి.సుధాకర్, కొనియాడారు. ఎల్ఐసి ని స్థాపించి 68 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో జమ్మికుంట మండల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు ఎల్ఐసి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో క్విజ్ పోటీల కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ విక్టర్ ఇమ్యూనియల్ , అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఇంద్రసేనారెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొనగా జమ్మికుంట బ్రాంచ్ డి ఓ ఈ .రాజేందర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని పొందగా, ద్వితీయ స్థానాన్ని కాకతీయ హై స్కూల్, తృతీయ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి విద్యార్థిని విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు మర్రి అవినాస్, కె రవికుమార్ , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## కర్ర కావలికి జోల కట్టి
# వ్యక్తి ప్రాణాలు కాపాడిన గ్రామస్తులు

**- కేశవాపురం బంధం వాగులో సినిమాను తలపించిన వైనం**

**సూర్యాపేట** స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ప్రజలు పూర్తిస్థాయిలో రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న వైనం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కేశవాపురం గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకెళ్తే తుంగతుర్తి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన పడిశాల కుటుంబరావుకు మంగళవారం ఉదయం తేలు కుట్టింది. అతనికి చికిత్స నిమిత్తం దవాఖానాకు తీసుకెళ్దామంటే ఇటీవల రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు కేశవాపురం బంధం ఉప్పొంగి ప్రవహిస్తున్నంతో రవాణా పూర్తిస్థాయిలో స్తంభించిపోయింది.. దీనితో అతనిని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు కర్ర కావడికి జోల కట్టి అతన్ని కూర్చోబెట్టుకొని ప్రవహిస్తున్న నీటి గుండా గ్రామస్తులు దాటివేసి అతన్ని ప్రాణాలను కాపాడారు.

## భారీ ఎన్ కౌంటర్‌లో తొమ్మిది మంది మృతి

**బస్తర్** చత్తీస్-ఘడ్ బస్తర్ డివిజన్ లో భారీ ఎన్కౌంటర్ చోటుచేసుకుంది. భద్రతా బలగాలకు,మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో తొమ్మిది మంది మావోయిస్టులు మృతి చెందగా భారీగా ఆయుధాలు మరియు పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దు బైరాంఘడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం ఏర్పాటు చేశారని సమాచారంతో భద్రతా బలగాలు ఈరోజు ఉదయం సుమారు ఏడు గంటల సమయంలో మావోయిస్టులు ఉన్న ప్రాంతంలోకి ప్రవేశించారు.దీంతో పోలీసుల రాకను గుర్తించిన మావోయిస్టులు కాల్పులకు దిగడంతో పోలీసులు కూడా ఎదురు కాల్పులు జరిపారు.దాదాపు నాలుగు గంటల పాటు ఇరువురు మధ్య కాల్పులు జరిగిన అనంతరం ఘటనా స్థలంలో 9 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యం కాగా ౹౦ఒఖీ,303,12 బోర్ ఆయుధాలతోపాటు భారీగా పేలుడు పదార్థాలు కూడా స్వాధీనం చేసుకున్నామని ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయని,ఘటన స్థలంలో సెర్చ్ ఆపరేషన్ కూడా కొనసాగుతుందని,బస్తర్ డివిజన్ ఐజి సుందర్ రాజ్ మరియు దంతెవాడ ఎస్పి గౌరవ్ రాయ్ వెల్లడించారు.

## వాగులో కొట్టుకుని పోతున్న వ్యక్తిని
# కాపాడిన పోలీసులు

**మెదక్** వాగులో కొట్టుకుని పోతున్న వ్యక్తిని పోలీసులు కాపాడారు. టేక్మాల్ మండలం గుండు వాగులో ఘటన జరిగింది. కల్లూరుకు చెందిన రమావత్ నందు (45) చేపలు పట్టేందుకు గుండు వాగు బ్రిడ్జి పైకి వెళ్లాడు. ప్రవాహం ఎక్కువ కావడంతో నీటిలో కొట్టుకుపోయాడు. బండరాయి అడ్డు రావడంతో దానిని ఆధారం చేసుకుని వాగులోనే ఉండిపోయాడు. నందును పోలీసులు తాడు సాయంతో కాపాడారు.

## తోటపల్లి వాగులో పుట్టుకపోయిన లక్ష్మయ్య మృతదేహం లభ్యం.



**బెజ్జంకి :** రెండు రోజులు రెస్క్యూ ఆపరేషన్ చేసిన అన్నీ తానై నడిపించిన సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మృతదేహాన్ని ఎలాగైనా త్వరగా లభ్యమయ్యేలా చూడాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను కు ఆదేశించారు.సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి, సిబ్బంది మరియు గజ ఈతగాళ్ల సహాయంతో రెండు రోజుల రిస్క్యూ ఆపరేషన్ చేసి లక్ష్మయ్య మృతదేహాన్ని కనుక్కున్నారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమాస్టర్ గురించి ప్రభుత్వ ఆసుపత్రి పంపించడం జరిగింది. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత మృతదేహాన్ని లక్ష్మయ్య మృతదేహాన్ని బంధువులకు అప్పగించడం జరుగుతుంది. రెండు రోజులు రిస్క్యూ ఆపరేషన్ చేసి మృతదేహాన్ని కనుక్కున్నందుకు పోలీస్ కమిషనర్ సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ఎస్ఐ కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది, గజతగాళ్లను అభినందించారు.

## వరద బాధితుల సహాయార్థం
# దాతలు ముందుకు రావాలి

**- ఎమ్మెల్యే బొలిశెట్టి పిలుపు**



**తాడేపల్లిగూడెం :** కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరద ముంపు లో ఉన్న బాధితులను ఆదుకోవడానికి తాడేపల్లిగూడెం లోని దాతలు ముందుకు రావాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తయారుచేసి పంపిణీకి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను ఆయన పరిశీలించి విజయవాడకు పంపించారు.

ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. వరద ముంపు లో ఉన్న వారిని ఆదుకునేందుకు తాను సైతం సిద్ధంగా ఉన్నానని తన వంతు సహకారాన్ని కూడా వరద బాధితులకు అందిస్తున్నట్లుగా తెలిపారు. స్థానిక భారతీయ విద్యా భవన్ ప్రాంగణం నుంచి సుమారు పది వాహనాల్లో ఆహార పొట్లాలను వరద ప్రభావిత ప్రాంతాలకు పంపించారు. ముందు ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను మనం కాపాడుకోవాలని ఎవరు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో తొలుత ఆహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

# నటన కోసం ఎలాంటి సాహసమైనా చేస్తా

**- ఐ చిత్రంలో గుడ్డివాడి పాత్ర కోసం అలాగే చేశా**
**- నటుడు విక్రమ్ వెల్లడి**

కథ, అందులోని పాత్ర కోసం తమని తాము మార్చుకునే, నటుల్లో విక్రమ్ ఒకరు. అంతేకాదు, కమర్షియల్ కథల కన్నా ప్రయోగాత్మక చిత్రాలకే ఆయన పెద్ద పీట వేస్తారు.అందుకే 'పితామగన్', 'కాశీ', 'అపరిచితుడు',ఐ'వంటి వైవిధ్య చిత్రాలు వచ్చాయి. ఇటీవల 'తంగలాన్'తో మరోసారి తన నట విశ్వరూపాన్ని నిరూపించారు. తాజాగా ఓ ఆంగ్ల మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 2001లో వినయన్ దర్శకత్వంలో వచ్చిన 'కాశీ' మూవీ విక్రమ్‌కు మంచి పేరు తీసుకొచ్చింది. ఇందులో ఆయన అంధుడిగా నటించారు. ఉత్తమ నటుడిగానూ ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందుకున్నారు. పాత్ర కోసం విపరీతమైన శారీరక మార్పులకు ప్రయత్నించడం వల్ల కొన్ని సమయాల్లో భయంకరమైన పరిస్థితులను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ మూవీ షూటింగ్ రోజులను గుర్తు చేసుకుంటూ 'సినిమాల్లో పాత్రకు అవసరమైనట్లు మారడం, నటించడమంటే నాకు ఇష్టం. ఇతరులతో పోలిస్తే, ఏదైనా ప్రత్యేకంగా చేయాలి. అది అందరూ చేసినట్లు ఉండకూడదు. నేను మందు తాగను, సిగరెట్ కాల్చను. కానీ, సినిమా పట్ల నాకున్న అభిరుచి నాకు విషంలాంటిది. నేను బాగా నటించాలని అనుకున్నప్పుడు అది మరింత ఎక్కువ విషంగా మారుతుంది. నేను 'కాశీ' (తెలుగులో శ్రీను, వాసంతి, లక్ష్మి) అనే మూవీ చేశా. అందులో నటించిన తర్వాత రెండు, మూడు నెలల పాటు నా కంటి చూపు మందగించింది. సరిగా చూడలేకపోయేవాడిని. ఎందుకంటే ఆ మూవీలో అంధుడిగా కనిపించడానికి కళ్లు పైకెత్తి చూడాల్సి వచ్చేది. ఆ ప్రభావం నా కంటి చూపుపై పడింది. మెల్లకన్ను వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించారు' అంటూ కాశీ మూవీ పూర్తయిన తర్వాత తనకెదురైన పరిస్థితిని గుర్తుచేసుకున్నారు. విక్రమ్ కెరీర్‌లోనే భారీ అంచనాలతో విడుదలైన మూవీ 'ఐ' . శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం కోసం విక్రమ్ పెద్ద రిస్క్ చేశారట. దాని ఫలితంగా మరిన్ని క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చేదని, తృటిలో తప్పించుకున్నట్లు తెలిపారు. కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ కార్మికుల జీవితాల ఆధారంగా దర్శకుడు పా.రంజిత్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'తంగలాన్'. ఈ సినిమా కోసం విక్రమ్ ఎంతగానో శ్రమించారు. మాళవిక మోహనన్, పార్వతి తిరువోతు కీలక పాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య ఆగస్టు 15న ఇది విడుదలై దక్షిణాదిలో మంచి సక్సెస్ అందుకుంది. ఆగస్టు 30న హిందీలో ఈ సినిమా విడుదలైంది. ఇప్పటివరకూ ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా వసూలుచేసింది.




# జనక అయితే గనక... నవ్విస్తుందట !




సుహాస్, సంకీర్తన జంటగా నటిస్తున్న 'జనక అయితే గనక' ఈ నెల 7న విడుదల కానుంది. సందీర్ రెడ్డి బండ్ల దర్శకత్వంలో హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మించారు. శిరీష్ సమర్పకుడు. సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో దిల్ రాజు మాట్లాడుతూ'సుహాస్ ప్రతి సినిమాతో ఒక్కో మెట్టు ఎక్కుతున్నాడు. కొత్త కథలు అందించే ప్రయత్నం చేస్తున్నాడు. 'జనక అయితే గనక' కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. ఆద్యంతం నవ్విస్తుంది' అని చెప్పారు. సుహాస్ మాట్లాడుతూ 'కథ విన్నప్పుడు నవ్వుతూనే ఉన్నా. ఈ సినిమాను ఓవర్సీసలో రిలీజ్ చేస్తున్నా' అని చెప్పారు. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ కథ బాగుందని మెచ్చుకున్నారని దర్శకుడు సందీపరెడ్డి చెప్పారు.

# అందాల ఆరబోతలో మాళవిక

మాళవికా మోహనన్ ప్రస్తతం సౌత్ ఇండియాలో వరుస భారీ సినిమాలతో దూసుకెళుతోంది. 2013లో తన మొదటి సినిమానే దుల్కర్ సల్మాన్ వంటి స్టార్‌తో నటించి వార్తల్లో నిలిచింది. ఆ తర్వాత తమిళంలో రజనీకాంత్ పేట, విజయ్ మాస్టర్, ధనుష్ మారన్ వంటి పెద్ద సినిమాలతో అగ్ర హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల వచ్చిన విక్రమ్ తంగలాన్ సినిమాలో ఆరతిగా నటించి విమర్శకుల ప్రశంసలు సైతం పొందింది. ప్రస్తుతం ప్రభాస్ రాజాసాబ్ సినిమాతో తెలుగులోనూ ఎంట్రీ ఇవ్వబోతుంది. ఇదిలా ఉండగా ఈ ముద్దుగుమ్మ దాదాపు 7 సంవత్సరాల తర్వాత యుద్ర అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇవ్వబోతోంది. గల్లీబాయ్, గెహరియాన్ వంటి సినిమాలతో దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు సిద్ధార్థ్ చతుర్వేది హీరోగా తెరకెక్కిన యుద్ర చిత్రంలో మాళవిక మోహనన్ కథానాయికగా నటించింది. సుమారు మూడేండ్ల క్రితం ప్రారంభించిన ఈ చిత్రం ఎట్టకేలకు అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని సెప్టెంబర్20న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఇటీవల ఈ మూవీ ట్రైలర్‌ను, సాతియా అంటూ సాగే ఓ రొమాంటిక్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. మాములుగానే బట్టల విషయంలో చాలా పొదుపును పాటిస్తూ.. అంతకుమించి అనేలా అందాలను ఆరబోసే ఈ సొగసరి ఈ యుద్ర మూవీలో ఓ రేంజ్‌లో రెచ్చిపోయింది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ చూస్తే ఈ విషయం ఇట్టే అర్థమవుతోంది. అంతేకాదు ఇంటిమేట్ సన్నివేశాలలోనూ శృతిమించి నటించింది. ఈక్రమంలో తాజాగా విడుదల చేసిన సాతియా అంటూ సాగే వీడియో సాంగ్‌లో అమ్మడి గ్లామర్, అందాలు, ముద్దు సీన్లు చూసి ఆమె అభిమానులు, సినీ లవర్స్ షాక్ అవుతున్నారు. గతంలో ఏ మూవీలోనూ మాళవికను ఇంత ఘాటుగా చూసిందిలేదని, మరి ఇంతలా రెచ్చి పోయిందేంటని కామెంట్లు చేస్తున్నారు. ఆ క్లిప్పులను సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు.మీరు ఇంతవరకు చూడలేదా ఇప్పుడే చూసి ఎంజాయ్ చేయండి మరి.



# ఆదిత్య 369 కోసం చిరంజీవి ప్రచారం




బాలకృష్ణతో కలిసి ఓ ఫ్యాక్షన్ మూవీ చేయాలని ఉందని అగ్ర కథానాయకుడు చిరంజీవి తన మనసులోని మాటను వెల్లడించిన సంగతి తెలిసిందే. చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి బాలకృష్ణ 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన ఈవెంట్‌కు చిరు, వెంకటేశ్ సహా పలువురు నటీనటులు, దర్శకులు హాజరై బాలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. 'ఇంద్ర', 'సమరసింహారెడ్డి' పాత్రలతో కథ సిద్ధం చేయాలని చిరంజీవి దర్శకులకు పిలుపునిచ్చారు. మరి అది ఎప్పుడు కార్యరూపం దాలుస్తుందో తెలియదు కానీ, ఒకప్పుడు బాలకృష్ణ సినిమా కోసం చిరు ప్రచారం చేశారు. తండ్రి నట వారసత్వం పుణికి పుచ్చుకున్న బాలకృష్ణ తన సినీ కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో అద్భుతమైన పాత్రల్లో నటించారు. అలాంటి చిత్రాల్లో 'ఆదిత్య 369' ఒకటి. . ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో చిరంజీవి పాల్గొని సందడి చేశారు. 'ఆదిత్య 369' రిలీజ్ అయిన తర్వాత మరింత ప్రచారం కల్పించడానికి, పిల్లలను, ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకర్షించడానికి నిర్మాత దూరదర్శన్‌లో ప్రకటనలు ప్రసారం చేయాలని ప్లాన్ చేశారు. చిరంజీవితో ప్రచారం చేయిస్తే మంచి ఫలితాలు వస్తాయని భావించి ఆయన్ను రిక్వెస్ట్ చేశారట. నిర్మాత అడగ్గానే వెంటనే ఒప్పుకొన్న చిరంజీవి 'ఆదిత్య 369' సినిమా యాడ్స్‌లో నటించారు. ఈ యాడ్స్ దూరదర్శన్‌లో ప్రసారం అయి ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్లకు రావడానికి తోడ్పడ్డాయి. బాలకృష్ణ నటన, ఇళయరాజా సంగీతం, సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వ ప్రతిభ, చిరు ప్రచారం సినిమాకు భారీ విజయాన్ని అందించాయి.

# మహిళలకు ఇది చీకటి కాలం

**చట్టాలను మార్చాలంటున్న అనన్య పాండే**



ఇది మహిళలకు చీకటి కాలమని బాలీవుడ్ నటి అనన్యపాండే అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. గతంతో పోలిస్తే ఇప్పుడు నటీమణులు వారి సమస్యలను ధైర్యంగా చెప్పగలుగుతున్నారని అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతీ విషయం గురించి మహిళలకు అవగాహన ఉండాలి. ప్రస్తుతం చాలా దారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. ఇది మహిళలకు చీకటి కాలం. ఈ దాడులను ఆపడం కోసం ఏం చేయాలో ఆలోచించాలి. మన చుట్టూ ఉండే పరిసరాలను గమనించుకుంటూ ప్రతి వ్యక్తిపైనా అవగాహన కలిగిఉండాలి. నేను ఇలాంటి పరిస్థితులపై ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉంటాను. వాస్తవానికి చట్టాలను మార్చాల్సిన సమయం వచ్చింది. ఇది చాలా అవసరమైన నిర్ణయం. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో అనన్య 'లైగర్' గురించి ప్రస్తావించారు. సినిమాల్లోని సన్నివేశాలపై హీరోయిన్లు ధైర్యంగా వారి అభిప్రాయాన్ని తెలపాలని అనన్య అన్నారు. 'నాకు ఏదైనా స్క్రిప్ట్ చెప్పినప్పుడు అది బాగా లేదనిపిస్తే.. వెంటనే స్పందిస్తాను. 'లైగర్' స్క్రిప్ట్ చదివిన తర్వాత కొన్ని మార్పులు చెప్పాను. మరి కొన్ని సన్నివేశాలు మార్చాలని సూచించాను. ఆ చిత్రబృందం నా సలహాలను పాటించింది. ఎంతో ఆనందంగా అనిపించింది. ఇలా అందరూ చెప్పగలగాలి' అని

# రాజమౌళి స్ఫూర్తితో గోట్ సినిమా నిర్మాణం

గోట్' చిత్రంలో దళపతి విజయ్‌ను కొత్తగా చూపించబోతున్నాం. భారీ తారాగణం ఉన్నా ఏడాదిలో చిత్రీకరణ పూర్తి చేశాం. దీనికి స్ఫూర్తి రాజమౌళి గారే. నేను ఆయనకు పెద్ద అభిమానిని. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని విడుదల చేయడం గౌరవంగా భావిస్తున్నాను' అని దర్శకుడు వెంకట్ ప్రభు చెప్పారు. ఈ నెల 5న ఈ చిత్రం విడుదలవుతున్న సందర్భంగా యూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా నటుడు ప్రశాంత్ మాట్లాడుతూ 'ఇదొక అద్భుతమైన చిత్రం. ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేసేలా ఉంటుంది. ఇంతమంది స్టార్స్‌తో ఒక సినిమా తీయడం మామూలు విషయం కాదు. వెంకట్ ప్రభు చాలా కష్టపడ్డారు. యువన్ మ్యూజిక్ ఈ చిత్రానికి ప్రత్యేకాకర్షణ' అన్నారు. నిర్మాత అర్చనా కల్పాతి మాట్లాడుతూ 'ది గోట్' చిత్రం గొప్ప విజయాన్ని సాధిస్తుదనే నమ్మకం ఉంది. మైత్రీ మూవీ మేకర్స్‌తో కలసి పనిచేయడం ఆనందంగా ఉంది. చాలా ఎక్కువ థియేటర్లలో చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. సినిమాను ఎంజాయ్ చేయండి' అని ప్రేక్షకులను కోరారు. మీనాక్షి చౌదరి మాట్లాడుతూ 'నా కెరీర్ ప్రారంభంలోనే ఈ చిత్రంతో చాలా గొప్ప నటీనటులతో పనిచేసే అవకాశం దక్కింది. విజయ్ గారు చాలా కూల్‌గా ఉంటారు. ఆయనతో పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాను. సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి' అన్నారు. విజయ్, వెంకట్ ప్రభుతో కలసి పనిచేసే అవకాశం దక్కినందుకు ఆనందంగా ఉంది అని లైలా చెప్పారు. చాలా రోజుల తర్వాత నా సినిమా వస్తోంది, మిమ్మల్ని అలరిస్తుంది అని స్నేహ అన్నారు.



# మల్కాజిగిరి సర్కిల్‌లో అక్రమ షెడ్ల నిర్మాణాలు

## జనావాసాల మధ్య విచ్చల విడిగా వెలుస్తున్న షెడ్ల నిర్మాణాలు

- పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని టౌన్ ప్లానింగ్ అధికారులు
- సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ అవినీతికి ఏది అడ్డురాదా.?
- ఈ సెక్షన్ ఆఫీసర్ అవినీతి చిట్టాకు చిత్రగుప్తుడు సరిపోడేమో.?







**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగపురందు అవినీతి అక్రమాలు చేయాలంటే తక్కున గుర్తుకు వచ్చేది ఆ సెక్షన్ ఆఫీసర్ పేరే ఆయనకు డబ్బులు ఇచ్చామంటే కాక ని కొంగ గా మారుస్తాడు కొంగని కాకిగా మారుస్తాడు అంటే డబ్బుపై వ్యామోహంతో జిహెచ్ఎంసి నియమ నిబంధనలు తుంగలో తొక్కేశారు ఆయన అవినీతి అంతా కాదు ఆయన అవినీతి చిట్టా రాయడానికి చిత్రగుప్తునికి కూడా చికాకు లేస్తుందేమో అన్నట్టుగా మారింది ఆయన పరిస్థితి. గతంలో ఈయనపై విజిలెన్స్ అధికారులు ఎంక్వయిరీ చేసిన దానిని కూడా మేనేజ్ చేసేసాడు అవినీతిని పట్టుకునే వాళ్ళకి అవినీతితో కొనేశాడా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి మరి లంచాలు అంతస్థాయిలో తింటే కవర్ చేయడం కష్టం కాదు కదా అని ప్రజలు ఆరోపిస్తున్నారు. మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలతో పాటు బారీ షెడ్ల నిర్మా ణాలు జనవాసాల మధ్య వెలుస్తున్న పట్టించుకునే నాధుడు లేకుండా పోయాడు. బారీ షెడ్ల నిర్మాణాలకు ఏలాంటి అనుమతలు లేకుండానే కొనసాగిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మల్కాజిగిరి సర్కిల్ గోకుల్ నగర్ కాలనీలో, నేరేడ్మెట్ ప్రధాన రహాదారి సమీపంలో, యాప్రాల్ పలు ప్రాంతాల్లో లంచాలు తీసుకొని బారీ షెడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపిన టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ పట్టించుకోకపోవడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అదే కాకుండా ఆయనకు నైవేద్యం ఇస్తే ఇలానే ఉంటుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఇక్కడి షెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గతంలో డీసీపీగా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్ యాదవ్ సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ అక్రమ షెడ్లకు పూర్తిగా సహకరించి భారీగా దండుకున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. స్థానికులు ఫిర్యాదులు చేసినా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు నోటీసులు జారీ చేస్తున్నామంటూ చేతులు దులుపుకుం టున్నారనీ కూల్చివేయడం లేదంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ కొత్తగా వచ్చిన ఏసిపి ఉన్నత అధికారులు స్పందించి అనుమతులు లేకుండా జనావాసాల మధ్య వెలుస్తున్న అక్రమ షెడ్లను వెంటనే కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

### కొత్తగా వచ్చిన ఏసిపి స్పందించేనా.? రిపోర్టర్ల ఆగడాలకు చెక్ పడేనా.?

మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగం నందు విధులు నిర్వహించాలంటే ఏసీపి లకు తలనొప్పిగా మారుతుంది ఎందుకంటే ఉన్నత అధికారులతో కాదు, ప్రజా ప్రతినిధులతో కాదు కానీ కొంతమంది రిపోర్టర్లతో ఇక్కడ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ ఇంటికి అనుమతులు కావాలన్నా కొంతమంది రిపోర్టర్లే పైరవీలు చేస్తారు. ఇదే కాకుండా నిర్మాణం జరగకముందే ఆక్యుఫెన్సీ సర్టిఫికెట్ జారీ చేయిస్తారు అధికారులకు లంచాలు ఇస్తే నియమనిబంధనలు పాటించకుండా కొంతమంది రిపోర్టర్లు చెప్పినట్టు వినడంతో ఇక్కడ కొంతమంది రిపోర్టర్లు అంటేనే స్థానికులు జంకుతున్నారు. మరికొంతమంది ముందుకెళ్లి అన్ని మేమే చూసుకుంటాం ఏ పత్రికలలో రాకుండా, ఎవరు రాకుండా మేమే చూసుకుంటాం అంటూ అక్రమ నిర్మాణదారుల నుండి లక్షల లక్షలు దండుకుని తోటి రిపోర్టర్ లనే మోసం చేసేంత దుర్మార్గులు సైతం ఉన్నారని కొంతమంది ఆరోపిస్తున్నారు. రిపోర్టర్ ని రిపోర్టరే మోసం చేయడం ఇక్కడ కొంతమందికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. అందరి రిపోర్టర్ల పేరు చెప్పి వసూలు చేయడం ఇక్కడ కొందరికి అలవాటుగా మారింది. రాసేది తక్కువ వసూలు చేసేది ఎక్కువ అన్నట్లుగా మారింది పరిస్థితి. ఇక్కడ వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు అక్రమ షెడ్లకు రిపోర్టర్ల అండదండలు ఉన్నాయని కాబట్టి జోనల్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కూల్చివేతలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# క్షేత్రస్థాయిలో లేకున్నా నిరంతర సమీక్ష

**వరదబాధితులను ఆదుకునేలా కార్యాచరణ**

**వైసిపి విమర్శలను తిప్పికొట్టిన డిప్యూటీ సీఎం పవన్**



**అమరావతి,(ప్రశ్న న్యూస్):** వరద బాధితులను కనీసం పరామర్శించలేదని వస్తున్న ఆరోపణలు, విమర్శలపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఆ ఆరోపణలకు వివరణ ఇచ్చారు. కొందరు కావాలని చేస్తున్న ప్రచారం తప్పు.. ఇందులో అర్థం లేదన్నారు. తాను భౌతికంగా వరద ప్రాంతాల్లో పర్యటించకపోయినా.. అన్ని సహాయక కార్యక్రమాలను మానిటరింగ్ చేశానని చెప్పారు. ఆయా శాఖల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేశానన్నారు. ఇదే అంశంపై మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన ఉపముఖ్యమంత్రి పవన్.. తనపై వస్తున్న ఆరోపణలు, విమర్శలను ఖండించారు. 'నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రం అతలాకుతలం అయ్యింది. ఉమ్మడి కృష్ణా జిల్లా మరింతగా ఎఫెక్ట్ అయ్యింది. ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే ఇలాంటి ఉపద్రవం ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎవ్వరూ ఊహించని విధంగా తెలంగాణ నుంచి వర్షాల వరద నీరు వచ్చింది. గత ప్రభుత్వం వారు ఏమీ చేయలేకపోయారు. అందువల్లే ఈ పరిస్థితి వచ్చింది. భవిష్యత్తులో ఫ్లడ్ కెనాల్స్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తాం. బుడమేరు వాగును గత ప్రభుత్వం విస్మరించింది. అన్నమయ్య ప్రాజెక్ట్ పరిస్థితి చూశాం. చిన్న చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులపై కూడా గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదు. విజయవాడపై ప్రత్యేక కోణంలో దృష్టి పెట్టాలి. ఇది ప్రకృతి విపత్తు. రూ. 80 కోట్లు జిల్లాలకు ప్రభుత్వం ఖర్చు పెడుతోంది. ఇలాంటి విపత్తులు రాకుండా ప్రతి సిటీకి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని పవన్ చెప్పారు. 'సహాయ పునరావాస కార్యక్రమాల కోసం 262 పంచాయతి రాజ్ టీమ్‌లను ఏర్పాటు చేశాం. చనిపోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. 1 లక్షా 72 వేల హెక్టార్లలో పంట దెబ్బతిన్నది. 17,645 హెక్టార్లలో ఉద్యానవన పంటలు నష్టపోయాయి.

2,851 కిలో మీటర్లు ఆర్ అండ్ బి రోడ్లు దెబ్బతిన్నాయి. వరద తగ్గుముఖం పట్టింది. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బుధవారం నాటికి 5 లక్షల క్యూసెక్కులు వరద నీరు వచ్చే అవకాశం వుంది. అతి తక్కువ సమయంలో ఎఫెక్టీవ్‌గా పని చేశాం. మూడు పార్టీల వ్యక్తులు కలిసి సహాయ కార్యక్రమాలలో పాల్గొనాలి. నా వంతుగా కోటి రూపాయలు సీఎం సహాయ నిధికి ఉడుతలా సాయంగా ఇస్తున్నాను. రాష్ట్ర హితవు కోరే ప్రతి వ్యక్తి ఇలాంటి సమయంలో సహాయ పడాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సహాయ కార్యక్రమాలకు ఆటంకం కలుగకూడదనే నేను వరద ప్రాతాలలో పర్యటించలేదు. మా శాఖలు పని చేస్తున్నాయి. వరద బాదితులకు నేను ఎక్కడి నుంచి అయినా ధైర్యం చెప్పవచ్చు. అధికారుల సూచనల మేరకే నేను అక్కడికి వెళ్లలేదు. రెస్క్యూ ఆపరేషన్స్ జరుగుతున్నప్పుడు నేను అక్కడికి వెళితే పరిస్థితి మరోలా ఉంటుందని భావించి.. వరద ప్రాంతాలకు వెళ్లలేదు. వైసీపీ చేస్తున్న విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కావాలని చేస్తున్న విమర్శలు తప్ప వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవడం లేదు.' అని పవన్ క్లారిటీ ఇచ్చారు. మరోవైపు విమర్శలపై జనసేన పార్టీ మంగళవారం స్పందించింది. ఆంధ్రప్రదేశ్‌లో చోటు చేసుకున్న వరద పరిస్థితులతోపాటు సహాయక చర్యలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపింది. అందులోభాగంగా పంచాయతీరాజ్ శాఖలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులతోపాటు గ్రామీణ నీటిసరఫరా శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొంది.అలాగే క్షేత్ర స్థాయిలో జరిగిన నష్టంపై నివేదికలను ఆయన పరిశీలిస్తున్నారని చెప్పింది. ఆ క్రమంలో యుద్ధప్రాతిపదికన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆ యా శాఖల ఉన్నతాధికారులకు పవన్ కల్యాణ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని జనసేన పార్టీ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. అందుకు సంబంధించిన వివరాలను జనసేన పార్టీ ట్విట్టర్ వేదికగా వివరించింది.

# పెన్‌గంగ ప్రాంతంలో మంత్రి పర్యటన

## బ్యాక్ వాటర్‌తోఓ నష్టం వస్తోందన్న ఎమ్మెల్యే పాయల



**ఆదిలాబాద్(ప్రశ్న న్యూస్):** జిల్లాలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించారు. జిల్లా సరిహద్దులో ప్రవహిస్తున్న పెన్ గంగ నది ఉద్ధృతిని పరిశీలించారు. బ్యాక్ వాటర్‌తో వందలాది ఎకరాల పంట చేలు నీట మునిగాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంత్రికి వివరించారు. రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ రాజర్షి షాను మంత్రి ఆదేశించారు. అంతకుముందు పట్టణంలో మూత పడ్డ సిమెంటు పరిశ్రమను సందర్శించారు. కేంద్ర సహకారంతో పరిశ్రమను తెరిపించి స్థానికులకు ఉపాధి కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రి వెంట ఎమ్మెల్యే తో పాటు కలెక్టర్, ఎస్పీ గౌష్ ఆలం, కాంగ్రెస్, భాజపా శ్రేణులు ఉన్నాయి. ఇదిలావుంటే బోథ్ ఎమ్మెల్యే అనిలాజాదవ్ మంగళవారం మండలంలో పర్యటించారు. అర్లి-టి గ్రామ శివారులో నీటమునిగిన పంటచేలను పరిశీలించారు. ఇందుకోసం వాగుదాటి పంటచేలకు వెళ్లి రైతులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీట మునిగిన పంటలకు ఎకరాకు రూ.40వేల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో రైతుల వారీగా పంటలను పరిశీలించి జాబితాను రూపొందించాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో తిరిగారు. ప్రజలను పలకరిస్తూ సమస్యలపై ఆరాతీశారు. కప్పర్ల ఎక్స్ రోడ్డు సమీపంలో లోతట్టు వంతెనను పరిశీలించి రాకపోకలు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్అండ్బి అధికారులను కోరతామన్నారు. దనోరలో మృతిచెందిన మేకల నారాయణ కుటుంబీకులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ నాగయ్యయాదవ్, మాజీ జడ్పీటీసీ సుధాకర్, నాయకులు లస్మన్న, సంజీవరెడ్డి, గోవర్ధన్ యాదవ్, రాకేష్, ఉల్లాస్, నరేందర్, కల్చాప్, గంగయ్య, కపిల్, అఫ్రోజ్, నితిన్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను ఆదుకోవాలి

**రాష్టానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సూచన**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రప్రభుత్వం వద్ద ఉన్న ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. యుటిలైజేషన్ నిధులపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు ఎలాంటి రిపోర్ట్ విడుదల చేయలేదని చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్ కింద రాష్ట్ర ప్రభుత్వం వద్ద రూ. 1300 కోట్లకు పైగా నిధులు ఉన్నాయని తెలిపారు. మరో రూ. 200 కోట్లు యూసీ నిధులున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి నివేదిక సమర్పిస్తే కేంద్ర ప్రభుత్వం దానికి తగిన నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని కిషన్‌రెడ్డి తేల్చిచెప్పారు. వరదల్లో చనిపోయిన వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 3లక్షలు వస్తాయని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన రూ. 5లక్షల్లో కేంద్రం ఇచ్చే రూ. 3లక్షలు కలుపుకొని ఇస్తారా? లేదా? రాష్ట్ర ప్రభుత్వమే రూ. 5లక్షలు ఇస్తోందా? అనే విషయంపై క్లారిటీ లేదని కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి.. వారం రోజుల కంటే ఎక్కువ రోజులు ఉంటే రూ. 16వేలు, వారం లోపుల ఆస్పత్రిలో ఉంటే రూ. 4 వేలను ఆస్పత్రి ఖర్చులకు కేంద్రం ఇస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంటు వ్యాధులు సోకకుండా మెడిసిన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17ఉత్సవాలపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శలు చేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వమే నిర్వహించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. 1948లో నిజాం లొంగిపోయిన రోజు... గణేలిష్ నిమజ్జనం ఒకేరోజు జరిగిందని చెప్పారు. మళ్లీ 75ఏళ్ల తర్వాత ఇది రిపేట్ అవ్వడం సంతోషమని కిషన్‌రెడ్డి వెల్లడించారు.






Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills,